# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 01-06-2026** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ప్రజల ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించామన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**

2. **ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నూతన రైల్వే జోన్ ఉపకరిస్తుందని వెల్లడించిన కేంద్రమంత్రి కె. రామ్మోహన్‌నాయుడు.**

3. **పంచాయతీల ఆర్థిక స్వావలంబనకు ఆదాయ వనరుల పెంపు కీలకమని పేర్కొన్న ఉపముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్.**

4. **స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని తెలిపిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్.**

===========================

పేదరికం లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా తుని మండలం చామవరంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని లబ్ధిదారులకు నగదును అందజేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ... ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం-పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా పింఛన్లు అందజేసే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ముఖ్యమంత్రి పేర్కొంటూ...

..వాయిస్.. 30 సెకన్లు

--------------------------

దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఈ రోజు నుంచి అధికారికంగా ప్రారంభం అయ్యాయి. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సమీపంలోని ఏ.ఎస్. పేట రైల్వే ట్రాక్ వద్ద దక్షిణ కోస్తా రైల్వే జోన్ స్వాగత బోర్డును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఆవిష్కరించారు. జోన్ ప్రారంభానికి గుర్తుగా రామ్మోహన్ నాయుడు మొక్కని నాటారు. అనంతరం రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నూతన రైల్వే జోన్ ఎంతో ఉపకరిస్తుందని అన్నారు

వాయిస్ ..30..సెకన్లు

రైల్వే జోన్.. ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి దోహదపడుతుందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిద్వారా సరకు రవాణా, మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం అవుతాయని తెలిపారు.

---------------------------

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరుగుతున్న పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం శిక్షణా తరగతుల్లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో "కార్యకర్తల వికాసం, పరిరక్షణ బాధ్యతలు" అనే అంశంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, శిక్షణా తరగతులు కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు, పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవసరమైన నైపుణ్యాలను అందిస్తాయని తెలిపారు.

---------------------------

పంచాయతీల ఆదాయ వనరులను బలోపేతం చేయడంతో పాటు పరిశ్రమలు, ప్రైవేటు విద్యాసంస్థల నుంచి రావాల్సిన పన్నుల వసూళ్లను సమర్థవంతంగా చేపట్టాలని ఉపముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన పన్నుల వసూళ్లపై గుంటూరు జిల్లా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ ..30.. సెకన్లు

---------------------------

స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని పేదరిక నిర్మూలనా శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల జీవనోపాధి కార్యక్రమాల సమీక్షా సమావేశంలో ఆయన నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాధి అవకాశాలను విస్తరించి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ రంగాల్లో ఉపాధి కార్యక్రమాలను విస్తరించనున్నట్లు మంత్రి తెలిపారు.

---------------------------

2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని 'స్వచ్ఛ గోదావరి – పవిత్ర పుష్కరాలు' లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా గోదావరి నదిలో పడవ ప్రయాణం చేసి కాలుష్య పరిస్థితులను స్వయంగా పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కేవలం 24 గంటల్లోనే 'ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు. పారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీటి కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూమ్ ద్వారా నదుల పరిస్థితిని ప్రత్యేక టాస్క్ ఫోర్స్ నిరంతరం పర్యవేక్షించనున్నట్లు చెప్పారు.

---------------------------

తిరుపతి–రక్ సౌల్ ఎక్స్ ప్రెస్ రైలు రెగ్యులర్ సర్వీసుల ప్రారంభోత్సవ కార్యక్రమం తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఈరోజు ఘనంగా జరిగింది. తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం. గురుమూర్తి జెండా ఊపి, రైలు తొలి ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. గతంలో ప్రత్యేక రైలుగా నడిచిన ఈ రైలు ఇప్పుడు సాధారణ రైలుగా అందుబాటులోకి తీసుకురావడం పట్ల గురుమూర్తి హర్షం వ్యక్తం చేశారు. దీని ద్వారా తిరుపతి ప్రాంత ప్రజలకు ఉత్తర భారత రాష్ట్రాలతో మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలను గుంతకల్లు రైల్వే డివిజన్ డిసిఎం మోహన్ క్రిష్ణ పాత్రికేయులకు వివరిస్తూ,

వాయిస్..30.. సెకన్లు

---------------------------

పర్యావరణ అనుకూలం, కాలుష్య రహితం, వాతావరణ మార్పులను తట్టుకునే నగరాల అభివృద్ధిపై చర్చించేందుకు విజయవాడలో "భారతదేశంలో సుస్థిర నగరాల సమగ్ర విధాన సదస్సు"ను నిర్వహిస్తున్నారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ సహకారంతో ఈ సదస్సు ను ఈ రోజు, రేపు రెండు రోజులపాటు నిర్వహిస్తున్నారు.

---------------------------

పాలు, పాల ఉత్పత్తులకు గల ప్రాధాన్యత పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈరోజు ప్రపంచ పాల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఐక్య రాజ్య సమితికి చెందిన ఆహార..., వ్యవసాయ సంస్థ – ఎఫ్ ఏ ఓ, పిలుపు మేరకు ప్రతి ఏటా జూన్ ఒకటవ తేదీన ఈ కార్యక్రమం జరుగుతోంది. మన దైనందిన ఆహారంలో పాలు ఒక ముఖ్యమైన భాగం. పాలు మన ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, శరీరానికి సమతుల్య ఆహారాన్ని అందిస్తుంది. అంతే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పాడి పరిశ్రమ కోట్లాదిమంది ప్రజలకు జీవనోపాధి కల్పిస్తోంది. ఇంతటి ప్రాధాన్యం సంతరించుకున్న పాల ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసేందుకే ఈరోజు పాల దినోత్సవం నిర్వహిస్తున్నారు.

---------------------------

గుంటూరు జిల్లా తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర మహిళా విభాగం సమావేశం నిన్న నిర్వహించారు. రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రులు, పార్టీ మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో మహిళలకు సంబంధించిన అంశాలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చించారు. మహిళల సాధికారత, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలపై పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు.

=====================